## ధరణి ఉంటేనే రైతులకు నిశ్చింత



ఎల్కతుర్తి : ధరణి వచ్చినప్పటి నుంచి భూముల రక్షణ విషయంలో నిశ్చింతగా ఉన్నాం. ఇదివరకు పహాణిల్లో వీఆర్వోలు ఇష్టమొచ్చినట్లు పేర్లు మార్చేవారు. దీంతో ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి ఇబ్బందులు పడేవాళ్లం. ధరణి రాకముందు భూమి రిజిష్ట్రేషన్ చేసుకున్న తర్వాత మళ్లీ వీఆర్వో, ఆర్ఐల చుట్టూ జమాబందీ కోసం నెలల కొద్ది తిరిగేది. గిప్పుడు గా బాధల్లేవ్. రిజిష్ట్రేషన్ కాగానే భూమిని పాస్‌పుస్తకాల్లో ఎక్కిస్తున్నరు. డిజిటలైజేషన్ కావడంతో వేలిముద్ర వేస్తే తప్ప రికార్డులు మారవు. రైతుల మేలు కోసం గింత మంచి ధరణి పోర్టల్‌ను సీఎం కేసీఆర్ తీసుకొస్తే దాన్ని తీసేస్తామని కాంగ్రెసోళ్లు, బీజేపోళ్లు అనడం సరికాదు. అట్లయితే మళ్లా రైతులకు ఇబ్బందులు తప్పవు.

**- జూపాక జడ్సన్, రైతు, గోపాల్‌పూర్, ఎల్కతుర్తి మండలం**

## కాంగ్రెస్ పాలనలో మడి పారలేదు



కమలాపూర్ : కాంగ్రెస్ పాలనలో నీళ్ల లేక మొదటి మడి కూడా పారలేదు. కరెంటు ఎప్పుడు వస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వకుండేది. నీళ్ల పెట్టేందుకు బాయి కాడికి రాత్రి పూట లైటు పట్టుకుని వెళ్లేది. లైటు ఎప్పుడు వెలుగుతదోనని నిద్రపోకుండా కావలికూర్చునేది. ఎప్పుడో అర్ధరాత్రి కరంటు వస్తే ఆ రాత్రి మోటారు చాలుచేస్తే మొదటి మడి పారకపోయేది. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక కేసీఆర్ దయతోనే 24 గంటల కరెంటు ఇస్తుండడంతో ఎవుసం తెల్లవడ్డది. ఎప్పుడు మోటారు పెట్టుకోవాలని అనిపిస్తే అప్పుడు బాయి కాడికి పోయి పెడుకుంటున్నాం. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఇచ్చేది తెల్వదు, సచ్చేది తెల్వదు.

**- గూడూరి రాజయ్య, రైతు, గుండేడు**



## 'దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలి'

మడికొండ, నవంబర్ 20 : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి కోరారు. కాజీపేట మీడియా పాయింట్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 20 ఏళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడంతోపాటు దళిత వాడల అభివృద్ధికి, సంక్షేమానికి వినయ్‌భాస్కర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. అందుకే ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సినవెల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, సభ్యులు రామంచ సారంగపాణి, మామిడిపల్లి అశోక్, బొడ్డు విజయ్‌కుమార్, బొడ్డు దేవయ్య, గాజుల సంపత్ పాల్గొన్నారు.


**Form C-1**

**Declaration about criminal cases**

(As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no. 536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr.)

| | | |
|---|---|---|
| Name and Adress of Candidate | : | **VINAY BHASKER DASYAM**<br>**H.No: 2-8-173, Waddepally,**<br>**Hanumakonda District - 506001.** |
| Name of the Political Party | : | **BHARAT RASHTRA SAMITHI** |
| Name of the Election | : | **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023** |
| Name of The Constituency | : | **105-WARANGAL WEST** |

I **VINAY BHASKER DASYAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of The Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | **Hon'ble High Court of Telangana** | **CRLA No. 321/2021** | **Pending adjudication before High Court of Telangana** | **Sec.174 (A), 147 of Railway Act. Allegations of trespass on to the railway track with banners and flags demanding for separate Telangana State** |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1. | **Special Sessions Judge for Trial of Criminal Cases relating to elected MP's and MLA's of the state of Telangana, Hyderabad 28-07-2021** | **Allegations of trespass on to the railway track with banners and flags demanding for separate Telangana State.**<br>**Fine.** | **Fine.**<br>*** But after filing of nomination The Hon'ble High Court is pleased to allow the appeal setting aside the Hon'ble lower court order. Therefore as a responsible Citizen I am giving this information.** |

In the case of election to council of state or election to legislative Council MLA's, mention the election concerned in place of Name of constituency.




విజయ్‌భాస్కర్ సమక్షంలో మద్దతు తెలుపుతున్న సంఘం బాధ్యులు

## 'దాస్యం'కు అరుంధతి మాదిగ సంఘం మద్దతు

కాజీపేట, నవంబర్ 20 : వచ్చే ఎన్నికల్లో దాస్యం వినయ్‌భాస్కర్‌కు పట్టణ అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేసింది. ఈ మేరకు తీర్మాన పత్రాన్ని కాజీపేటలో సోమవారం జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్‌కు సంఘం పట్టణ అధ్యక్షుడు సిలువేరు విజయ్‌భాస్కర్ అందజేశారు.



హనుమకొండ : 51వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న దాస్యం రేవతీ భాస్కర్, కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**పశ్చిమ ఎమ్మెల్యేగా దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ నగరంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సోమవారం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు.**

**- నమస్తేతెలంగాణ నెట్‌వర్క్**



హనుమకొండ చౌరస్తా : 6వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న సుందర్‌రాజ్ యాదవ్



హనుమకొండ చౌరస్తా : బొక్కలగడ్డలో..



కాజీపేట : బాపూజీనగర్‌లో..



హనుమకొండ సిటీ : అక్షరకాలనీలో..



గిర్మాజీపేట : 29వ డివిజన్‌లో..

## బీఆర్ఎస్ గెలువాలని ప్రత్యేక అభిషేకాలు

మడికొండ, నవంబర్ 20 : ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందాలని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ ఆధ్వర్యంలో మడికొండ మెట్టుగుట్టపై సోమవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. నాయకులు నార్లగిరి రమేశ్, దువ్వ కనకరాజు, శిరుమల్ల దశరథం, మర్యాల కృష్ణ, కొండ్ర శంకర్, దువ్వ నరేశ్, కాళేశ్వరపు శ్రీకాంత్ పాల్గొన్నారు.



అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు